# రఘు కూడా నవ్వేడు!

రచన: బదరీనాథ్

నేను బొంబాయిలో పని చేస్తున్న రోజులవి. అప్పుడు నాకు మహా వుంటే పాతికేళ్ళకంటే యెక్కువ లేవు. ఆ సంవత్సరమే మా ఆవిడ కాపరానికొచ్చింది. పెద్దవాళ్ళందరూ ఆ దూరదేశంలో కాపరం పెట్టడం మంచిది కాదంటున్నా కొన్నాళ్ళు ఆ జీవితం కూడా చవిచూద్దామనే ఉద్దేశ్యంతో యేమైన సరే మా ఆవిణ్ణి తీసుకొచ్చాను. రెండు గదులు అద్దెకి తీసుకుని అందులో వుండేవాళ్ళం. చిన్నవాళ్ళం అవటం చేతనో, బాగా అనుభవం లేనివాళ్ళమవటం మూలానో, పెద్దవాళ్ళెవళ్ళూ వుండి మమ్మల్ని అదుపులో పెట్టకపోవడంవల్లనో - ఆ రోజుల్లో కాపురం ఆరునెలల్లా సాగించాం: ప్రొద్దున్నే ఓవల్టిన్ - రకరకాల టిఫిన్లూ. పదింటికల్లా హోటల్ మీల్సు, ఒంటి గంటకల్లా మళ్ళీ కాఫీ ఫలహారాలు. ఇవన్నీ పూర్తయాక ఓ టాక్సీ వేసుకుని మాట్నీ, ఫస్టుషో, సెకండ్ షో మొత్తం అన్ని షోలు చూసేసి అర్ధరాత్రి వేళకి యింటికి చేరుకునేవాళ్ళం. ఆ రోజు ఏదో యింగ్లీషు పిక్చరు. మా యింటికి కొద్దిదూరంలోనే ఆ థియేటర్ వుండటంవల్ల నేనూ, సరోజా కూడా నడిచే వెళ్ళాం. సెకండ్ షో పదకొండున్నరకే అయిపోయింది. జనం అంతా వెళ్ళేక నేనూ సరోజ నెమ్మదిగా బయల్దేరాం. మా పక్క నుంచి ఒకాయనా, బేబీనెత్తుకుని ఆయన భార్య, (భార్య అనుకుంటాను,) మమ్మల్ని దాటుకుంటూ వెళ్ళిపోయారు. కొంతసేపయాక ఎవరో సరోజ కొంగు పట్టుకుని లాగుతున్నారని చెప్పింది. తనకి వెనక్కి తిరిగి చూట్టానికి భయం. నేను వెనక్కి తిరిగి చూశా. ఎవరూ కనిపించలేదు. ఎవ్వరూ లేరు నడవమన్నాను’

"అరె! మళ్ళీ యెవరో లాగుతున్నారండీ" అంటుంది సరోజ ఈసారి అతిహిస్టీరికల్‌గా వెనక్కి తిరిగి చూశాను. మానవ మాత్రుడన్నవాడెవ్వడూ నాకక్కడ కనిపించలేదు.

"నీకేమైనా దెయ్యం పట్టిందా? మతిపోయిందా?" అని కేక వేశాను. "అదేమిటండి... అరె... స్పష్టంగా అల్లా లాగుతూ వుంటేను" అంటుందే గాని తను వెనక్కి తిరిగి చూడదు. చెప్పొద్దూ. ఈ మాటు నిజం నాకు భయం వేసింది. దెయ్యమేమో అనుకున్నాను. అసలల్లా యెందుకనుకున్నానంటే, వెనకటికి మా పెత్తల్లికొడుకు దెయ్యమై ఆవిడమీద మమత తీరక అస్తమానమూ ఆవిడ కొంగుపట్టుకు తిరుగుతూ వుండేవాట్ట, ఆ సంగతి చటుక్కుని జ్ఞాపకం వచ్చింది. ఇంతలో ధైర్యం చేసి సరోజ కొంగు గట్టిగా లాక్కుంది ముందు కడుగేసిందో లేదో 'కెవ్వు' మని యేడుపు వినిపించింది ఏమిటోఅని చూద్దుం గదా, మూడేళ్ళ కుఱ్ఱవాడు, సాక్సూ బూట్లూ వేసుకున్నాడు. చాలా టిప్‌టాప్‌గా వున్నాడు. చూడ్డానికి బాగా ధనవంతుల పిల్లాడిలాగే కనిపిస్తున్నాడు. కొద్ది నిమిషాల క్రితం మా ముందునించి గబగబా నడచి వెళ్ళిన వాళ్ళబ్బాయ్ అయివుంటాడనుకున్నాం. వేగంగా ముందుకు నడచి వాళ్ళకోసం చూశాను. కాని వాళ్ళు ఆ పరిసరాలు దాటి కనిపించకుండా వెళ్ళిపోయారు. పోనీ మరెవ్వరి కుర్రాడేమో అని గట్టిగా వీధిలో కేకేశాను. ఎవరూ తిరిగిపలకలేదు. వెళ్తున్నవాళ్ళందరికీ కుర్రాణ్ణి చూపించి 'ఈ అబ్బాయి మీకు తెలుసునా' అనడిగా. అందరూ సానుభూతితో పెదవులు విరిచి వెళ్ళిపోయేవాళ్ళే. 'చచ్చాం గాదేవుడా' అనుకున్నాం సరోజ గుండెల్లో రాయి పడింది. ఆ కుర్రాడి మెళ్ళో సన్నటి గొలుసు చెయినూ వేళ్ళకి నాలుగుంగరాలూ వున్నాయి. "ఇలాంటి అందంగా

ముద్దొస్తూ వున్నాడండీ, ఇల్లాంటి పాపాయి మనకీవుంటే బాగుండు' నంది సరోజ. 'సరే ఛస్తాంలే సంధిమంత్రంలా వుంది నీ మాట. ఇప్పుడీ కుర్రాణ్ణి యేంచేయటం ఎవరికియ్యటం? పోనీ పోలీసుస్టేషన్‌లో అప్పజెప్పితే---? పిల్లాడేడుస్తాడు. ఎల్లాగోలా మనవే అప్పజెపుదా మంది సరోజ. ఆకుర్రాణ్ణి మాయింటికి తీసుకు వెళ్లాం. వాడేడుపు లంకించుకున్నాడు. అప్పటికే పన్నెండున్నరయింది. వాడేడుస్తూ వుంటే సరోజకూడా యేడుపొచ్చినంతపన యింది. ఇద్దర్ని సముదాయించలేకమధ్యని నేను తన్నుకున్నాను.

'నీకేంకావాలమ్మా' అనడిగావాణ్ణి.

"మమ్మీకావాలి' అన్నాడుముద్దుగా.

ఖూనీ చేశావురాబాబూ! అనుకున్నాను.

"చాక్‌లెట్ కావాలా. ఇంద తీసుకో"

"అరె! నాకు మమ్మీయే కావాలంటేనూ" అని చాక్‌లెట్ కూడా తీసుకున్నాడు. అఖండు డివిరా నాయనా అనుకున్నా.

సరోజ పాలుతీసుకొచ్చింది పూర్తిగా తాగే శాడు.

"నాకు మమ్మీకావా" అన్నాడు మళ్ల.

ఏవిరాదేవుఁడాయేమిటీసంగతి. ఇది పెద్దసమస్య అయి కూర్చుంది. పోనీ పగలైతే యెల్లాగోలా యేడుద్దుం. ఒంటిగంటదాకా ఏడ్చి కాస్త నిద్దర పోయాడు మేమూ ప్రక్కనే రెండు కునుకులు తీశాం. ఇంతలో యెలాగోలా తెల్లవారింది. ఇంకనూ యేడుస్తునే లేచాడు.

"నాకు మమ్మీగావాలి...మమ్మీ..." అని ఆపాప యేడుస్తుంటే నా గుండె నీరయిపో యింది పోనీ రేడియోలో బ్రాడ్‌క్రాస్టు చేయిస్తేనో? వెరీగుడ్-ఈ ఐడియా బాగుందను కున్నాం. ఇమ్మీడియట్‌గా రేడియో స్టేషన్‌కి వెళ్ళి ఫలానా ఆనమాళ్ళున్న కుర్రాడు నిన్న రాత్రి ఫలానా థియేటర్‌దగ్గర మారిపోయి మా దగ్గర సురక్షితంగా వున్నాడు. తల్లిదండ్రులు ఫలానా ఎడ్రస్‌గల యింటికొచ్చి ఆ కుర్రాణ్ణి తీసుకెళ్ళవచ్చు. అని చెప్పి యింటికొచ్చాను. "వీధిలో ఎవరో కాచుకూచున్నారు. మమ్మీ అని పెద్దసంతోషముతో సరోజ చేతుల్లో నుంచి ఆ విడ ఒళ్ళోకి ఒక్కగెంతు గెంతాడు కుర్రాడు. ఆ విడ సంతోషం చెప్పతరం కాదు ఆయన నారెండు చేతులూ పట్టుకొని "మీకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు. మా కోసం చాలా శ్రమపడ్డారు...కాని మాయిల్లు-ఈ పక్కల్లే అని చూపించాడు. ఒక్కసారి ఆశ్చ ర్యంతో ఊగిపోయాను. ఇంతలో ఆ విడనన్నడి గింది. మీపేరు బదరీనాథ్ కదూ-అని ఆశ్చర్యంతో అవు నన్నట్లు తలవూపాను. "హరి బదరీ ఎంతపని చేశావురా? నేనెవర్నో నీకింకా జ్ఞాపకం రాలే" అనేసిందావిడ! కళ్ళప్పగించి చూస్తున్నా ఖూనీ అయిపోయిన వాడిలా. సరోజని లేదేమి టని కళ్ళతో ప్రశ్నించింది. అంతా అగమ్య గోచరంగావుంది - అని నేనూ కళ్ళతోటే చెప్పాను; "అల్లా గుడ్లప్పగించి చూస్తావేం. అప్పుడే మర్చిపోయావన్నమాట నన్ను. ఎల్లాగ యితే బొంబాయిలో పనిచేస్తున్నాం గదా అని మనవాళ్ళని మర్చిపోటం మంచిదికాదబ్బాయ్' అంది కొంటెగా మందలిస్తూనూ! అయినా ఆదే మిటో వింతగా చూస్తున్నాను. ఆవిడ మమ్మల్నం దర్ని గారడీచేసేస్తూంది. ఇంతలో నాకుఛటుక్కుని జ్ఞాపకం వచ్చింది, నువ్వు అనసూయవు గదూ? అని ధైర్యంగా అడిగేశాను 'అమ్మయ్య యిప్పటికి జ్ఞప్తికొచ్చానన్నమాట' అంది నవ్వుతూ.

"ఈ విణ్ణానాండి మాడమన్నారు అతగాడు ఎడ్రస్సైనా మీకివ్వకుండానూ" అంది సరోజ.

అవు నని నేను సరోజకీ అనసూయ వాళ్ళా యనికీ మా బాంధవ్యాలు వివరించాము. అంతా కలసి ఒక్కమాటు నవ్వాం, మళ్ళీగట్టిగా నవ్వు కున్నాం. మా నవ్వుతో చిన్న రఘుకూడా కలిపి తనూ నవ్వాడు.